**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**ప్రాంతీయ వార్తలు**

**తేదీ. 15.03.2026** **సమయం.13.10 గంటలు**

**ముఖ్యాంశాలు**

1. సుమారు 521 కోట్ల వ్యయంతో చేపట్టిన కాజీపేట్‌లో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు 85 శాతం పూర్తయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు.
2. గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా తొలి ప్రసంగంతో రేపటి నుండి తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమవేశాలు ప్రారంభం కానున్నా .
3. రాష్ట్రంలో వంట గ్యాస్ కొరత లేదని, నిన్న ఒక్క రోజే 2 లక్షల 43 వేల సిలిండర్లను సరఫరా చేశామని పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు.
4. మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. ఆ పేరుతో నివాసాలను కూల్చివేస్తామంటే అడ్డుకుంటామని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు స్పష్టం చేశారు.

…………………………………………………………..

**KISHAN REDDY**

కాజీపేట్‌లో రైల్వే మాన్యుఫాక్చరింగ్ యూనిట్ పనులు 85 శాతం పూర్తయ్యాయని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి తెలిపారు. ఈ యూనిట్ దేశంలోని రైల్వే రోలింగ్ స్టాక్ తయారీ సామర్థ్యాన్ని పెంచడంలో కీలక పాత్ర పోషించనుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ప్రాంతీయ పారిశ్రామిక అభివృద్ధికి కూడా ప్రోత్సాహం కల్పించనుందన్నారు. ఈ యూనిట్ నిర్మాణానికి సుమారు 521 కోట్లు వ్యయం అవుతోందని, యూనిట్‌లో ప్రధానంగా మెయిన్ షాప్, టెస్ట్ షాప్, పెయింట్ షాప్, పరిపాలనా భవనాలు, అంతర్గత రైల్వే ట్రాక్‌లు, ఇతర యుటిలిటీ సదుపాయాలు నిర్మాణంలో ఉన్నాయన్నారు. ఈ ప్రాజెక్టు పూర్తయితే దేశంలో రైల్వే తయారీ రంగానికి కొత్త

ఊతం లభించడమే కాకుండా, తెలంగాణలో పారిశ్రామిక అభివృద్ధికి కూడా దోహదం చేయనుందని ఒక ప్రకటనలో తెలియచేశారు.

.......... PN

**ASSEMBLY SESSION**

రేపటి నుంచి తెలంగాణ శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ సమావేశాల్లో 2026-27 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన వార్షిక బడ్జెట్‌ను ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. తొలి రోజు గవర్నర్ శివ ప్రతాప్ శుక్ల సభను ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం సభ బుధవారానికి వాయిదాపడనుంది. 17న సెలవు,18న గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ, 19న ఉగాది కావడంతో 20 వ తేదీన వార్షిక బడ్జెట్ ను ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క సభలో ప్రవేశపెట్టనున్నారు. 21న రంజాన్, 22వ తేదీ ఆదివారం కావడంతో సభ తిరిగి 23న ప్రారంభమయ్యే అవకాశం ఉంది. తొలి రోజు గవర్నర్ ప్రసంగం అనంతరం సభ వాయిదా పడిన వెంటనే సభా కార్యక్రమాలను నిర్ణయించడానికి మంత్రి మండలి సమావేశం కానుంది. ఈ నెల 30 వరకు సమావేశాలు జరిగే అవకాశం ఉంది.

...........డెస్క్

**D K ARUNA, MP**

చేనేత రంగాన్ని, దానిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాలను ఆదుకోవడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలను అమలు చేస్తూ, రాయితీలను కల్పిస్తున్నాయని మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణ అన్నారు..నారాయణపేట జిల్లా కోటకొండ గ్రామంలో చేనేత పనిముట్లను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కేంద్ర అమలు పరుస్తున్న పథకాలను వినియోగించుకుని గ్రామాల్లో పేదలు అభివృద్ధిలోకి వస్తున్నారన్నారు..గద్వాల్ నారాయణపేట చీరలకు జాతీయస్థాయిలో ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు.

**బైట్. డి కే అరుణ**

.......పిటిసీ మహబూబ్ నగర్

## KAMAREDDY – ROADS

కామారెడ్డి చుట్టూ  ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సుమారు 500 కోట్లు కేటాయించాలనని కేంద్ర రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీని స్థానిక ఎమ్మెల్యే వెంకట రమణా రెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా 54 కిలోమీటర్ల పొడవుతో రింగు రోడ్డు నిర్మాణానికి సంబంధించి స్థల పరిశీలన, వ్యయం ప్రణాళికలను వేగవంతం చేయాలని కేంద్ర మంత్రికి విన్నవించారు. తన విజ్ఞప్తిపై కేంద్రమంత్రి సానుకూలంగా స్పందించారని, అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించినట్లు వెంకట రమణా రెడ్డి తెలిపారు.

.....పిటిసి

## IFTAR PARTY

తెలంగాణ ప్రభుత్వం ప్రతి ఏటా ప్రతిష్టాత్మకంగా నిర్వహించే "రంజాన్ ఇఫ్తార్ విందు" ఈ  రోజు సాయంత్రం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో ఘనంగా జరగనుందని  మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి  మహ్మద్ అజారుద్దీన్ ఒక ప్రకటనలో తెలిపారు.  ఈ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితోసహా పలువురు మంత్రులు హాజరై, ముస్లిం సోదరులతో కలిసి విందులో పాల్గొననున్నారని పేర్కొన్నారు. ఈ వేడుకను పురస్కరించుకుని ప్రభుత్వం ఎల్బీ స్టేడియం ప్రాంగణంలో భారీ ఏర్పాట్లు పూర్తి చేసిందన్నారు. మత సామరస్యానికి ప్రతీకగా నిర్వహించే ఈ విందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, మత పెద్దలు, వేలాది మంది ముస్లిం సోదరులు హాజరవుతారని తెలియచేశారు.

........DESK

## LPG – UTHAM KUMAR REDDY

రాష్ట్రంలో నిన్న ఒక్క రోజే 2 లక్షల 43 వేల  371 వంట గ్యాస్ సిలిండర్లను సరఫరా చేసినట్లు పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఒక  ప్రకటనలో తెలిపారు. ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్  93,826, హిందుస్థాన్ పెట్రోలియం కార్పోరేషన్ 79,976, భారత్ పెట్రోలియం కార్పోరేషన్ 68,571 సిలిండర్లను వినియోగదారులకు అందచేశాయని

పేర్కొన్నారు. తాజా పరిస్థితుల నేపద్యంలో గృహ వినియోగదారులతో పాటు వసతిగృహాలు, ప్రభుత్వ సంస్థలు, ఆసుపత్రిలకు వంట గ్యాస్ కొరత లేకుండా చూసేందుకు గాను ప్రభుత్వం నిఘాను తీవ్రతరం చేసిందన్నారు.

.......... DESK

**KTR - MOOSI**

మూసీ సుందరీకరణకు తాము వ్యతిరేకం కాదని.. ఆ పేరుతో నివాసాలను కూల్చివేస్తామంటే అడ్డుకుంటామని బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టి. రామారావు స్పష్టం చేశారు. నిన్న జరిగిన మూసీ పునరుజ్జీవం- పవర్ పాయింట్ వర్సెస్ పబ్లిక్ పాయింట్' కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మూసీ సుందరీకరణ జరగాలంటే ముందుగా అందులో మురికిజలాలు కలవకుండా చూడాలన్నారు. శుద్ధి చేసిన నీటిని మూసీలో ప్రవహింపచేయడానికి గత ప్రభుత్వం 31 ఎస్టీపీలు నిర్మించిందన్నారు. బఫర్ జోన్ పేరుతో అనేక కుటుంబాలను నిర్వాసితులను చేయడం సహేతుకం కాదన్నారు..

........ PTC HYD

**SIRCILLA –**

కేంద్ర ప్రభుత్వం కూలీల కోసం ప్రవేశపెట్టిన "వికసిత్ భారత్ గ్యారంటీ పర్ రోజ్ గార్ అండ్ ఆజీ వికా మిషన్" ( విబీ జీ రామ్ జీ) లో గతంలో 100 రోజుల పని దినాలను 125 రోజులకు పెంచడం ప్రతీ కూలికి లాభా దాయకమని, రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం నాగయ్య పల్లి గ్రామానికి చెందిన తోట శేఖర్ చెప్పారు.. ఆకాశవాణితో ఆయన మాట్లాడుతూ........

**<u>బైట్.. తోట శేఖర్</u>**

....... PTC

**BJP RAMACHANDRA RAO**

హైదరాబాద్ నగర ప్రజలు స్పష్టమైన మార్పు కోసం ఎదురుచూస్తున్నారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. వివిధ పార్టీల సీనియర్ నాయకులు బీజేపీలో చేరిన

సందర్భంగా రామచంద్రరావు మాట్లాడారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సుపరిపాలనపై విశ్వాసంతో పెద్దఎత్తున ప్రజలు భారతీయ జనతా పార్టీలో చేరుతున్నారన్నారు. తెలంగాణ రాజకీయాల్లో సార్థక మార్పు తీసుకురావడానికి ఇది ఒక సంకేతమని చెప్పారు. బీజేపీతోనే నగరానికి పారదర్శక పరిపాలన, సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. జీహెచ్ఎంసీని అశాస్త్రీయంగా మూడు భాగాలుగా విభజించిన కుట్ర వెనుక రాజకీయ లెక్కలు ఉన్నాయని ఆరోపించారు.

............ PN

**NIRMAL – WEATHER**

నిర్మల్ జిల్లా అంతటా ఉష్ణోగ్రతలు పెరగడంతో భూగర్భ జల మట్టాలు అడుగంటుతున్నాయి. ఈ సందర్భంగా జిల్లా భూగర్భజల అధికారి శ్రీనివాస్ బాబు ఆకాశవాని ప్రతినిధితో మాట్లాడుతూ...నీటి పొదుపు పాటిస్తూ, వినయోగించిన నీటిని భూమిలో ఇంకించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.

**బైట్. శ్రీనివాస్ బాబు**

........పిటిసీ

**TS RAINS:**

రానున్న రెండు రోజుల్లో ఎండ తీవ్రత గరిష్ఠ స్థాయికి చేరడంతో పాటు అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఉత్తర తెలంగాణలోని జిల్లాలలో ఉరుములు, మెరుపులతో కూడిన జల్లులు కురిసే అవకాశం ఉందని పేర్కొంది. ఈ వర్షాల కారణంగా వాతావరణం కొంత మేరకు చల్లబడే అవకాశం ఉందని వెల్లడించింది. ఇప్పటికే భద్రాచలం, మహబూబ్ నగర్ జిల్లాల్లో అత్యధికంగా 40 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయని తెలియచేసింది. హైదరాబాద్ లో 36 నుంచి 39 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతల నమోదయ్యే అవకాశం ఉందని, ఇదే పరిస్థితి మరో రెండు రోజులు కొనసాగనుందని పేర్కొంది.

........ DESK